# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు








సంపుటి : 01 | సంచిక : 27 | వరంగల్ | గురువారం, 02 అక్టోబర్ 2025 | పేజీలు : 04


పాఠకులు, వీక్షకులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులకు దసరా శుభాకాంక్షలు.. విజయ దశమి సందర్భంగా గురువారం పాలకుర్తి వాణి కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం సంచిక వెలువదు. పునర్దర్శనం శనివారం..

## జడ్పీటీసీ అభ్యర్థులపై సీఎం దిశానిర్దేశం



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** జెడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్ 5 నాటికి జెడ్పీటీసీ అభ్యర్థుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి జెడ్పీటీసీ స్థానం నుంచి ముగ్గురి పేర్లను ప్రతిపాదించాలని సూచించారు.అక్టోబర్ 5 లోపు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ కు అభ్యర్థుల జాబితాను అందజేయాలని సీఎం మంత్రులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.





# గౌడ సంఘం అధ్యక్షుడిగా రమేష్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ముత్తారం గౌడ సంఘం అధ్యక్షులుగా నలమాస రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పొడిశెట్టి శోభన్ బాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో ముత్తారం గ్రామ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




















# వైభవంగా శ్రీచండీ మహా హోమం

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం వేదపండితులు, పురోహితులు గంగు. రఘు శర్మ,గంగు. నవీన్ శర్మ ఆధ్వర్యంలో మహా మంత్రోచ్ఛరణ మధ్య పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పూజలు అందుకుంటూ కొలువై ఉన్నటువంటి శ్రీ దుర్గా భవాని అమ్మవారు బుధవారం మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వగా అమ్మవారి సన్నిధిలో శ్రీ చండీ మహా హోమం కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండగగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భక్తులు, యువచైతన్య యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ ను జనగామ జిల్లా కన్వీనర్ గడ్డం బాబు అధ్యక్షతన వీఆర్ ఫౌండేషన్ అధినేత మోలుగురి యాకయ్య ఆవిర్భావ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. మోలుగురి యాకయ్య మాట్లాడుతూ.. కార్మికులకు ఏ సమస్యలు వచ్చినా వారికి తక్షణమే న్యాయం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం నాయకులు తూటి పరిషరాములు, ప్యారపు సోమయ్య, సంగి వెంకన్న, ఏడబెల్లి యాకన్నా, పిట్టల సతయ్య, కోడిశాల సోమయ్య గోగుల సంపత్, మంగ శోభన్ బాబు, సోమ శ్రీకాంత్, పాలకుర్తి మండల యూనియన్ అధ్యక్షులు ఇరుగు.అశోక్, దండంపెల్లి. ఆంజనేయులు, పాలడుగు.ప్రశాంత్ చిటూరి. ప్రభాకర్, బండిపెల్లి. ఉపేందర్, గీత కార్మికులు పాల్గొన్నారు.













### ఉర్సు రంగాలీల మైదానంలో

# దసరా ఉత్సవాలు

### ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** ఉర్సు రంగాలీల మైదానంలో దసరా ఉత్సవాల సందర్భంగా 2 న మధ్యాహ్నం 03:00 గంటల నుండి 03 ఉదయం 05:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.

- ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్ నుండి ఐనవోలు ఆర్చ్,వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లవలెను,
- కరీంనగర్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు,కొత్తపేట, ఎనుమముల, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను,
- హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ నుండి వెళ్లవలెను.
- ఉర్సు గుట్టకు వచ్చే వాహనాల కోసం క్రింది ప్రదేశాలలో పార్కింగ్
- హన్మకొండ హంటర్ రోడ్ నుండి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, BR నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర, ఆకుతోట ఫంక్షన్ హాల్, నాని గార్డెన్, JSM స్కూల్ వద్ద వాహనాలను పార్కింగ్
- కడిపికొండ నుండి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్
- RTO జంక్షన్ నుండి వచ్చే వాహనాలు, లక్ష్మీ ఫంక్షన్ హాల్ ఓపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర..
- కరీమాబాద్ నుండి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర

---

### అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్ ఫోర్క్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా ఆరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5 లక్షల 92వేల రూపాయలతో పాటు, 6845 గ్రాముల బంగారు నాణాలు, 150 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెప్పాలి సైదులు, రామకృష్ణ, పొడిల సురేష్ కుమార్, పొడిల శ్రీధర్ గా గుర్తించారు. అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడించారు. ముఠా పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ పోర్స్ ఇన్స్ స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ. టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ వంశీ కృష్ణ, దిలీప్, తో టాస్క్ పోర్స్ మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది ని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.







Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341